జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో బ్రిలియంట్ స్కూల్ విద్యార్థికి 169వ ర్యాంకు

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని బ్రిలియంట్ స్కూల్ విద్యార్థి 2021 బ్యాచ్ గుగులోతు సందీప్ ఎన్‌టీఏ ద్వారా నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో ఎస్టీ రిజర్వేషన్ లో169వ ర్యాంకు సాధించారు. విద్యార్థిని బుధవారం ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నక్క కృష్ణయ్య శాలువా పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందిచారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి పి.మాధవి, టీ. రాణి,ముంతాజ్ హమీద్ ,పి.రాజు,బి.సంజయ్ శ్రీశైలం పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

గురువారం 29 జూన్ 2023

1 నుండి ఎన్సీసీ వార్షిక శిక్షణా క్యాంప్

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

నల్లగొండ జిల్లాలోని వివిధ పాఠశాలలకు, కళాశాలలకు చెందిన ఎన్సీసీ క్యాడేట్స్‌తో వార్షిక శిక్షణా క్యాంప్ నిర్వహిస్తున్నట్లు 31 తెలంగాణ బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్, పరిపాలనాధికారి అనుజ్ మన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహించే ఈ వార్షిక శిక్షణా క్యాంపుకు 570 మంది ఎన్సీసీ క్యాడేట్స్ హాజరవుతారని పేర్కొన్నారు. వార్షిక శిక్షణ క్యాంపు నల్లగొండ పట్టణం రాంనగర్‌లోని జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో నల్లగొండ జిల్లాలోని వివిధ పాఠశాలలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ప్రగతి నివేదన సభకు సర్వం సిద్ధం

- నేడు మంత్రి కేటీఆర్ రాక

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గంలో గడిచిన తొమ్మిదేండ్లలో రూ.5402 కోట్లతో జరిగిన అభివృద్ధిని పనులు, ప్రభుత్వం అందించే సంక్షేమ



పథకాలను ప్రజలకు అందించిన తీరును వివరించేందుకు తుంగతుర్తి నియోజకవర్గ ప్రగతి నివేదన సభను తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ నిర్వహిస్తున్నారు. నేడు మండలకేంద్రంలోని చౌరస్తాలో జరిగే బహిరంగ సభకు సర్వం సన్నద్ధం చేశారు. మండలం, మున్సిపాలిటీ నుంచి సభకు పదివేల మందిని తరలించడానికి బీఆర్ఎస్ గ్రామాల మున్సిపాలిటీలను 15 వార్డుల్లో ఇన్‌చార్జిలను నియమించి బాధ్యతలు అప్పగించారు. సుమారు 40 వేల మందికి పైగా తరలించడానికి ఏర్పాటు చేస్తున్నారు.

కళాకారులచే స్వాగత ర్యాలీ

రాష్ట్ర మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి ప్రగతి నివేదన సభకు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న సందర్భంగా కొయ్యవారిచే గుస్సాడీ నృత్యాలు , డప్పు వాయిద్య కళాకారులచే, మహిళ కళాకారులచే కోలాటాలు ఒగ్గు బృందాలతో సుమారు 4000 మంది భారీ ర్యాలీతో స్వాగతం పలకనున్నారు.

20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మున్సిపాలిటీ కేంద్రంలో 5కోట్లతో పురపాలక భవన నిర్మాణం, 3కోట్లతో టౌన్ హాల్, 3 కోట్లతో సీసీరోడ్లు, 3కోట్లతో డ్రైనేజీలు, 2కోట్లతో డంపింగ్ యార్డ్, కోటితో సమీకృత మార్కెటు కోటి తో వైకుంఠధామం పాటు మరికొన్ని పనులకు శంకుస్థాపన చేయనున్నారు.



తొమ్మిది సంవత్సరాల్లో తొమ్మిది నియోజకవర్గానికి తీసుకువచ్చిన నిధులు చేసిన పనులు అందించిన సంక్షేమ ఫలాలను ప్రజలకు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ వివరించడం జరుగుతుంది. ప్రజల ఆశలకు అనుగుణంగా చేసిన పనులు బహిరంగ సభ ద్వారా వివరిస్తూ నాడు నెత్తురు పారిన నేలలో నేడు గోదావరి జిల్లాలో పారించి పచ్చని పంట పొలాలుగా పాడిపంటలకు నిలయంగా తీర్చిన వైనాన్ని సభ్యులుగా చెప్పనున్నారు.



3న కలెక్టర్ ధర్నాను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

సీపీఐ(ఎం) అధ్వర్యంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జూలై 3వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం సీపీఐ(ఎం) కనగల్ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని చెప్పి ఇప్పుడు గృహ లక్ష్మి పథకం కింద మూడు లక్షలు ఇస్తాం అని అనడం ఎంత వరకు బావ్యం అన్నారు. ఇండ్ల స్థలం ఉన్న వారికి గృహ లక్ష్మి పథకం క్రింద 5 లక్షలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం 10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి, మండల కార్యదర్శి కందుల సైదులు, సహాయ కార్యదర్శి కానుగు లింగాస్వామి, సోషల్ మీడియా కన్వీనర్ మహ్మద్ అక్రమ్, మండల కమిటీ సభ్యులు నెలుగుందరశి లింగయ్య, షేక్ సుల్తానా, గునలపురి మరయ్య, బోగరి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

పశుమిత్రలకు కనీస వేతనమివ్వాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ - భువనగిరి

పశుమిత్రలకు ప్రభుత్వం కనీస వేతనమివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ పశుమిత్రల యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.అనంతరం స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుమిత్రులకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 2500 మంది, జిల్లా వ్యాపితంగా 106 మంది సేవలు అందిస్తున్నారని



,ఇందులో మహిళలే ఉన్నారని తెలిపారు. వీరికి తన ఊరుతో పాటు సబ్ సెంటర్ పరిధిలోని పశువులకు రాత్రనక,పగలనక సేవలు అందిస్తున్నారని చాకిరి చేయించుకోవడం తప్ప ఏమి ఇవ్వడం లేదని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కనీస వేతనమివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు,పశు మిత్ర యూనియన్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వరలక్ష్మి, బోడ భాగ్య ,జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీలత, జిల్లా సహాయకార్యదర్శి శిరీష, వసుధ, లలిత, రామనుజమ్మ, రమా దేవి పాల్గొన్నారు.

- అనుమతి లేని వెంచర్లు ఏర్పాటు చేస్తే అధికారులకు పండుగే
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వ్యాపారులు
- పట్టించుకోని అధికారులు

పుట్టగొడుగుల్లా ... పుట్టుకొస్తున్న లే అవుట్లు

నవతెలంగాణ -చివ్వేంల

మండలంలోని వివిధ గ్రామాలతో పాటు జాతీయ రహదారి (365బి బి)కి అనుకోని ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీప గ్రామపంచాయతీలలో విచ్చల విడిగా వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు లేఅవుట్లుగా మార్చేస్తున్నారు . వ్యవసాయ భూములు కనుమరుగు అవుతున్నాయి.జిల్లా కేంద్రానికి సమీపంలో ఉండడంతో మండలంలో అనుమతి లేని లే అవుట్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. అటువైపు అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది.



ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల పక్కన పొలాలు, చెలకలు కొని ప్లాట్లు చేసి వ్యాపారం కొనసాగిస్తున్నారు.

కోట్లల్లో వ్యాపారం..

సూర్యాపేట మున్సిపాలిటీలో విలీనమైన కుడ కుడ తోపాటు సమీప గ్రామపంచాయతీ లైన ఐలాపురం, ఎంజి నగర్ తండ వరకు వెంచర్లు పుట్టగొడుగుల్లా ఏర్పాటు చేశారు. కుడ కుడ, ఐలాపురం రెవిన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని పట్టాలు చేసుకొని వెంచర్లు ఏర్పాటు చేసి కోట్లలో వ్యాపారం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ భూములు బడా బాబుల చేతులలో మాయమవుతున్న రెవిన్యూ అధికారులు లక్షల రూపాయలు తీసుకోని అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదని పలువురు ఆరోస్తున్నారు.. కుడకుడ లో భూమి కోట్ల రూపాయలు పలుకుతుండడంతో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

నిబంధనలు పాటించని వ్యాపారాలు...

ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టారీతిన వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. వెంచర్లు ఏర్పాటు చేసే స్థలంలో యజమానులు 30 ఫీట్ల వెడల్పు రోడ్లను నిర్మించాలి. రోడ్ల చివర్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను సిమెంట్, కాంక్రీట్ తో నిర్మించాలి కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్లు తాగునీటి సౌకర్యం కల్పించాలి. ప్లాట్లు కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకునే ప్రజలకు ఆహ్లాదం కోసం గ్రామ పంచాయతీ నిబంధన మేరకు పార్కులను ఏర్పాటు చేసి మొక్కలు నాటి అభివృద్ధి చేయాలి. దీని కోసం స్థానిక సంస్థలకు 10 శాతం స్థలం వెంచర్ యజమానులు అప్పగించాలి. గ్రామ పంచాయతీ పేర రిజిస్ట్రేషన్ చేయించాలి. ఈ ఏర్పాటు అన్ని చేశాక లే అవుట్ అనుమతులకు దరఖాస్తులు చేసుకోవాలి. అధికారులు నిబంధనల మేరకు అభివృద్ధి జరిగిన పక్షంలో లే అవుట్ అనుమతులు మంజూరు చేస్తారు. అప్పుడు నిర్ణిత ఫీజును ప్రభుత్వానికి చెల్లించాలి. కానీ ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న వెంచర్లలో ఎక్కడ కూడా నిబంధనలు అమలు కావడం లేదు. దింతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం నిబంధనలను గాలికి వదిలేసి రియల్టర్లతో కుమ్మక్కై ప్రోత్సహిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది . కొన్ని గ్రామపంచాయతీ లలో వెంచర్లు ఏర్పాటు చేసి పూర్తి ప్లాట్లు అమ్ముకున్న అధికారులు లేబెట్ యజమానితో చెయ్యి కలిపి భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని , జిల్లా స్థాయి అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నట్లు హడావిడి చేసి చేతులు దులుపుకున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా పంచాయతీ రాజ్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి అనుమతి లేని వెంచర్లకు అడ్డుకట్ట వేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అధికార పార్టీ నాయకుల అక్రమ లే అవుట్ ల రియల్ దందా

తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్



మండలంలో అధికార పార్టీ నాయకులు కుడకుడ గుట్ట చుట్టూ, ఐలాపురం, రోల్లబండ తండా,బీబిగుడెం , చివ్వెంల గ్రామాల పరిధిలో ప్రభుత్వ భూముల ను కలుపుకొని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ వెంచర్ లు చేసి మధ్యతరగతి ప్రజలను మభ్య పెట్టి ప్లాట్లు అమ్ముతున్నారు . దంతాలపల్లి సూర్యాపేట రోడ్డులో కుడకుడ ను ఆనుకొని వున్న ఒక గుట్ట పక్కన ప్రభుత్వ భూమిని ఆక్రమించి బహిరంగంగా యదేచ్ఛగా ,ప్లాట్లు చేసిన కూడా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు.

రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఉక్కు పాదం మోపాలి.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెళ్లి సైదులు..



వ్యవసాయానికి ఆమోగ్యమైన భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వినియోగించకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టానురాజ్యాంగ భూములను కొనుగోలు చేసి అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. సూర్యాపేట చుట్టుపక్కల ప్రతిరోజు కోట్ల రూపాయలు రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా చేతులు మారుతున్నా ప్రభుత్వ ఆదాయం మాత్రం అంతంత మాత్రంగానే ఉంది . ఎక్కడ ప్లాట్ చేసిన అక్కడ ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 శాతం ప్రభుత్వానికి స్వాధీనపర్చాల్సి ఉండగా ఎక్కడ ప్రభుత్వానికి ఇచ్చిన దాఖలాలు లేవు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలి.

మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం- డీపీఓ యాదయ్య

అక్రమ లేఅవుట్స్ విషంపై మా దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.



సీసీరోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా నుండి జంకానగూడ చౌరస్తా వరకు నూతనంగా నిర్వహించే సీసీ రోడ్డు పనులను బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరిశీలించి నాణ్యత లోపాలు జరగకుండా చూడాలని కోరారు. అనంతరం స్థానిక అర్బన్ కాలనీలో వేస్తున్న రోడ్డు పనులు పరిశీలించి పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నరసింహ, టిఆర్ఎస్ నాయకులు గోమారు సుధాకర్ రెడ్డి ఏవి కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

కార్పొరేట్ ,ప్రయివేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలి

నవతెలంగాణ - భువనగిరి

జిల్లాలో ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సూపరిం టెండెంట్ వెంకట కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రయివేటు పాఠశాలలు పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఫీజు నిర్ణయించడంలేదన్నారు. కనీసం స్కూల్ ఆవరణలో నోటీస్ బోర్డు పైన ఫీజుల వివరాలను పొందుపరచడం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కార్పొరేట్ , ప్రయివేటు పాఠశాల ఆవరణలోనే నోటు పుస్తకాలు ఇతర స్కూల్ సామగ్రి అమ్ముతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్, జిల్లా సహాయ కార్యదర్శి చింతల శివ, జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య రాజు, జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సాయి, వట్టిపల్లి శివ ,బర్రె రాజు పల్లెర్లసందీప్ పాల్గొన్నారు.



ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాలకూరి మల్లయ్య అంశమ్మ ఆరోగ్య రీత్యా హాస్పిటల్ ఖర్చుకు కంచర్ల కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పంపిణీ రూ.20 వేల ఆర్థిక సాయం వారి అనుచరులు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుంకర ధనమ్మ యాదగిరిగౌడ్, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు, ఎక్స్ ఎంపీటీసీ ఆవుల నరసింహ, బీఆర్ఎస్ నాయకులు సుంకరబోయిన నరసింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని మంత్రి హరీశ్‌రావుకు వినతి

నవతెలంగాణ- రామన్నపేట



యాదాద్రి భువనగిరి జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాలను నిబంధనలకు అనుగుణంగా ఉన్న రామన్నపేట మండలంలో ఏర్పాటు చేయాలని కోరుతూ మండల పరిసర గ్రామాలకు సంబంధించిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు బుధవారం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావును హైదరాబాదులో కలుసుకొని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నపేటలోని ప్రభుత్వ ఆసుపత్రి పడకల స్థాయిని 300 పెంచుతూ మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రికి రోజురోజుకి వైద్య అవసరం కోసం చుట్టుపక్కల మండల గ్రామాల ప్రజలు వందలాదిగా వస్తూ ఉంటారాన్నారు. ఆస్పత్రి కట్టి నేటికీ దాదాపుగా 50 ఏండ్లు పూర్తవుతుందని, భవనం శిథిలావస్థకు చేరిందని, భవనాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నకిరేకంటి నాగరాజు, గోలి హరికృష్ణ, రావణ్, అనిల్, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు సన్మానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 1989-91 బ్యాచ్ విద్యార్థులు వేణుగోపాల్‌రెడ్డి, ప్రసన్నలు డీఎస్పీలుగా పదోన్నతి పొందిన సందర్భంగా విద్య బుద్ధులు నేర్పిన ఎకనామిక్స్ అధ్యాపకులు డాక్టర్ అక్కనపల్లి మీనయ్య, బాటని ఆధ్యాపకులు లక్ష్మారెడ్డిలను బుధవారం హైదరాబాద్‌లోని లహరి రిసార్ట్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



బక్రీద్, ఏకాదశి పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఆర్డీఓ గోపీరామ్, డీఎస్పీ నాగేశ్వరరావు

నవతెలంగాణు దేవరకొండ

బక్రీద్, తొలి ఏకాదశి పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆర్డీఓ గోపిరామ్, డీఎస్పీ ఎం.నాగేశ్వరరావు సూచించారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాంతి సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీలకు అతీతంగా అన్ని మతాల సాంప్రదాయాలను ,పండగలను గౌరవించుకొని ప్రశాంత వాతావరణ జరుపుకోవాలన్నారు. పండగలను జరుపుకుంటున్న వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్‌శాఖకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, కమిషనర్ వెంకటయ్య, ఇన్‌చార్జి సీఐ పరుశురాం, కౌన్సిలర్ గాజుల మురళి, నక్క వెంకటేష్ యాదవ్, కళ్యాణ్‌నాయక్, వివిధ మతాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎంపీ కోమటిరెడ్డి ఆర్థిక సాయం



● ఒక్కో కుటుంబానికి రూ.1లక్ష అందజేత

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని బర్కత్పురలో రెండు రోజుల క్రితం స్టార్ ఫ్రూట్ మార్కెట్లో ఏసీ కంప్రెసర్ పేలి ఫ్రూట్ మార్కెట్ ఓనర్ కలీం, అందులో పనిచేసే సాజిద్ మృతి చెందగా ఆ కుటుంబాలకు పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ. 2 లక్షల ఆర్థిక సాయం అందించారు. బుధవారం నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.1 లక్ష రూపాయల చొప్పున అందించారు. అదేవిధంగా గాయపడిన సలీమాకు 25 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గుమ్మల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఫ్రూట్ మార్కెట్‌లో ఏసీ కంప్రెసర్ పేలి ఇద్దరు మృతి చెందడం బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్థిక సాయం అందించినట్టు తెలిపారు. వారి కుటుంబాలకు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎల్లవేళలా అండగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆమేర్, ఇంతియాజ్, బాబా, సమద్, ఖలీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బ మధు, మహమ్మద్ ఖలీల్, ఇంతియాజ్, అఫ్జల్ ఖాన్, తయార్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, షేక్ జహంగీర్, ముజీబ్ సమీవుల ఖాద్రి, ఇర్ఫాన్, రహీం, తబ్రేజ్, మొయినా తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యా మండలి చైర్మెన్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఉన్నత విద్య మండలి చైర్మెన్‌గా ఆచార్య ఆర్.లింబాద్రిని, వైస్ చైర్మెన్‌గా ఆచార్య ఎస్‌కే. మహమూద్‌ను నియమించిన సందర్భంగా బుధవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మా కృష్ణారావు, ఓఎస్‌డీ ఆచార్య అల్వాల రవి, పాలకమండలి సభ్యులు డాక్టర్ ఆకుల రవి, డాక్టర్ బీ.సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీగా పదోన్నతి పొందిన వేణుగోపాలరెడ్డికి సన్మానం



నవతెలంగాణ-పెద్దవూర

పఠాన్ చెరువు సీఐగా బాధ్యతలు వహిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి డీఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా స్వంతగ్రామం ముకుందపురం వెళ్తున్న విషయం తెలుసుకుని పెద్దవూర మండల కేంద్రానికి చెందిన పలువురు విద్యార్థినేతలు, వేణుగోపాల్‌రెడ్డి అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మీ అభిమనానికి పాత్రుడనై మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గండికోట యాదగిరి, జంపుల రవి, ఏబీవీపీ విద్యార్థి నాయకులు జోగురమేష్, రవి నాయక్, నిడమనూరు కో-ఆప్షన్ సభ్యులు సలీం, తిరుమలగిరి మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు నహీం తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన వ్యక్తిని కనిపెట్టి కుటుంబ సభ్యులకు అప్పగింత

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆన్‌లైన్ బెట్టింగ్, చెడు వ్యసనాలకు పాల్పడి, అప్పులు ఎక్కువై, ఆర్థిక భారంతో 08 నెలల క్రితం అదృశ్యమైన సాంబయ్య అనే వ్యక్తి ఆచూకిని కనిపెట్టి బుధవారం తెల్లవారుజామున ఎస్ఐ కృష్ణయ్య, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు అతనిని హైదరాబాదు నుండి తీసుకొని వచ్చి అతని భార్య, తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గుంటూరు జిల్లా, దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామానికి చెందిన సాంబయ్య నల్లగొండ పట్టణానికి చెందిన అనుషకు మూడు సంవత్సరాల క్రితం వివాహం కాగా గత సంవత్సర కాలం నుండి వారిద్దరూ మిర్యాలగూడలోని హనుమాన్‌పేటలో ఉంటూన్నారు. అనుష ఒక ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా, సాంబయ్య ఒక రైస్ మిల్లు ఆపరేటర్‌గా పని చేస్తూ జీవిస్తున్నారు. కాగా చెడు వ్యసనాలకు, ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడిన సాంబయ్య అనే వ్యక్తి లక్షల్లో డబ్బులు కోల్పోయి, అప్పుల భారంతో మనస్తాపం చెంది 2022 నవంబర్ ఒకటవ తేదీన అతని సెల్ ఫోను, ఇతర డాక్యుమెంట్లను ఇంట్లోనే పెట్టి ఇంటి నుండి వెళ్ళిపోయాడు. అతని ఆచూకి కోసం వెతికి ఆ తర్వాత మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సాంబయ్య అదృశ్యంపై అతని భార్య అనుష ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి ఆచూకీ కోసం నిరంతరం కృషి చేస్తూ ఎట్టకేలకు హైదరాబాద్‌లోని ఓ ప్రాంతంలో ఉంటున్న సాంబయ్యను వెతికి తీసుకొని వచ్చి అతని భార్య, తల్లిదండ్రులకు అప్పగించారు. మిస్సింగ్ అయిన సాంబయ్యను అప్పగించినందుకు కుటుంబ సభ్యులు ఆనందంతో ఉప్పొంగిపోయారు. మిస్సింగ్ కేసును చేదించిన ఎస్సై, హెడ్ కానిస్టేబుల్‌లను టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ ఏ. నరసింహారావు అభినందించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎర్రమధ కరుణాకర్ కోరారు. మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వాష్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ట్రైనింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని స్లం సమాఖ్యలు, పట్టణ సమైక్యలు, పొదుపు సంఘాలు రిసోర్స్ పర్సన్స్ ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేరవేయ్యాలన్నారు. అందుకు సంబంధించి రిసోర్స్ పర్సన్స్ ప్రతిరోజు క్రమం తప్పకుండా వాటిపైన శ్రద్ధ చూపించాలని తెలిపారు. రిసోర్స్ పర్సన్స్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెప్మా డీఎంసీ శివాజీనాయక్, మాస్టర్ ట్రైనర్ యాకూబ్, మెప్మా టీఎంసీ బక్కయ్య, సివోలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సిఎల్ఆర్ పీ.పార్వతి, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని షాపల్లి గ్రామంలో నిమ్మన గోటి సత్తయ్య కుమారుడు మరణించారు. బుధవారం నిర్వహించిన పెద్దకర్మకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ సిద్ధగోని స్వామిగౌడ్ హాజరై పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మన గోటి వెంకన్న, గోలి సాగర్ రెడ్డి, జాల ముకుందం పాల్గొన్నారు.

విద్యుత్ లూజు లైన్లను సరి చేయండి



● సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ శ్రీదేవి

నవతెలంగాణ-నకిరేకల్

వర్షాకాలంలో గాలివానలకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్‌శాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ స్తంభాల మధ్య ఉన్న లూజు లైన్లను వెంటనే సరి చేయాలని సూచించారు. మిషన్ భగీరథ హెడ్ అండ్ వద్ద మరమ్మత్తుల కారణంగా వారం రోజులపాటు నీటి సమస్య ఉంటుందని తెలిపారు. ఆ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను కోరారు. అంతకుముందు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తమ తమ గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో అండాలు, జడ్పి కోఆప్షన్ సభ్యులు జాన్ శాస్త్రి వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

యువశక్తిని మేలుకొల్పేందుకు క్విజ్ కాంపిటీషన్



నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ యువశక్తిని మేల్కొల్పేందుకు రాజీవ్ గాంధీ ఫీజు కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు ఫీజు కాంపిటీషన్ నియోజకవర్గ ఇన్చార్జి పిసిసి స్పోకెన్ రామ్ శెట్టి నరేందర్ పేర్కొన్నారు బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ ఫీజు కాంపిటీషన్ సన్నాహక సమావేశం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంపిటీషన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి జులై ఒకటో తేదీ వరకు అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ తో కూడిన వెబ్ లింకును పొందటానికి 7661899899 నెంబర్ కు మిస్ కాల్ ఇవ్వాలని, రిఫరల్ కోడ్ 1580 ఎంటర్ చేయాలని తెలిపారు. 60 నిమిషాల్లో 60 ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించాల్సి ఉంటుందన్నారు. విజేతలుగా నిలిచిన వారికి ల్యాప్ టాప్ లు, స్మార్ట్ ఫోన్ లు, ట్యాబ్ లు, మహిళా విజేతలకు ఎలక్ట్రిక్ స్కూటీలను ప్రత్యేక బహుమతులుగా అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పిసిసి ప్రతినిధులు నకిరేకంటి ఏసు పాదం, సుంకర బోయిన నరసింహ , రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, వనం చంద్రశేఖర్, గుణగంటి రాజు గౌడ్, ముద్దం విజయ్, పులిగిల్ల శంకర్, జ్యోతిబస్, గంగారపు గణేష్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ- చిట్యాలటౌన్

చిట్యాల మండల కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు జిట్టా స్వామి మాతృమూర్తికి క్యాన్సర్ వ్యాధి బారిన పడటంతో చికిత్స తీసుకుంటున్న వారిని బుధవారం కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని చికిత్స నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట డీసీసీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ జమండ్ల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కందాటి రమేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు పాల శివకుమార్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జంపాల వెంకన్న, వల్లమల యాదగిరిరెడ్డి, శేఖర్, లింగస్వామి, బాలకృష్ణ, నాగరాజు, విష్ణు, ఎండీ.యూసుఫ్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అప్పు ప్రాణం తీసిందా?

● యువకుని హత్య కేసులో పోలీసుల అదుపులో ఇద్దరు అనుమానితులు

● ఇద్దరేనా..ఇంకా ఉన్నారా?

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణంలోని పాత రామాలయ వీధికి చెందిన పులిజాల రఘురాములు దారుణ హత్యకు పాల్పడిన అనుమానితులను దేవరకొండ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. రఘురాములు సోమవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి మంగళవారం హత్యకు గురైన విషయం విధితమే. ఈ హత్యకు అప్పుల బాకీ తగాదే కారణమని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడు రఘురాములు స్నేహితుల దగ్గర కొంతమేర డబ్బు అప్పుగా తెచ్చి ఇవ్వడంలో ఆలస్యం చేసినట్లు తెలుస్తుంది. సోమవారం అప్పు ఇచ్చిన వారు రఘురాములకు ఫోన్ చేసి డబ్బులు అడగడంతో దేవరకొండకు వస్తే కొంతమేర డబ్బులు చెల్లిస్తానని చెప్పినట్లు తెలుస్తుంది. దీంతో అప్పు ఇచ్చిన వారు షిఫ్ట్ కారులో ముగ్గురు వచ్చి రఘురాములను కలుసుకొని అందరూ కలిసి మహబూబ్‌నగర్ రోడ్డులోని పెట్రోల్ బంక్ వెనక పాడైన రైస్ మిల్లు వద్ద మద్యం సేవించినట్లు సమాచారం. ఈ క్రమంలో డబ్బు చెల్లింపులో తేడా రావడంతో హైదరాబాదు నుంచి వచ్చిన యువకులు ఆవేశానికి గురై రఘురాములు ముఖంపై పిడి గుద్దులు గుద్దడంతో స్పృహ తప్పిపోయిన రఘురాములను సమీపములోని తుల్చమ్మ కుంటకు తీసుకెళ్లినట్లు సమాచారం. అక్కడ స్పృహలోకి రాకపోవడంతో భయపడిన వారు కారులో మిషన్ కాంపౌండ్ నుండి సేరిపల్లికి వెళ్లే దారి పక్కనే పండుకోబెట్టి రఘురాములు వాహనాన్ని అడ్డంగా పెట్టి అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. ఇదంతా సోమవారం రాత్రి సీసీ కెమెరాలలో బంధీ కావడంతో సీసీ ఫుటేజీలను పరిశీలించగా ఈ తతంగం గమనించిన పోలీసులు సిబ్బందిని అలర్టు చేసి హైదరాబాదులో వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. హత్యలో ఇద్దరే ఉన్నారా.. ఎక్కువ మంది ఉన్నారని కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది. వారిని పూర్తిస్థాయిలో విచారిస్తేగాని మరిన్ని విషయాలు బయటకు వచ్చే అవకాశాలు లేకపోలేదని పలువురు అనుకుంటున్నారు.

అర్హులైన పేదలకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి

● సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అర్హులైన పేదలకు ఇండ్లు స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణరెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) తిప్పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఈ రాష్ట్రంలో అర్హులైన పేద ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందన్నారు. తిప్పర్తి మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో సొంత ఇల్లు, సొంత ఇంటి జాగలేక ప్రజలు అద్దె భవనాలలో నివసిస్తున్నారు. మండల వ్యాప్తంగా అర్హులైన పేదలందరికీ సొంత జాగా ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజల సమస్యలు పట్టించుకోకపోతే రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం బిక్షం, సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్, కేవీపీఎస్ జిల్లా నాయకులు గంటే కంపు రమణయ్య సీపీఐ(ఎం) మండల నాయకులు చనగోని వెంకన్న ఆకిటి లింగయ్య, ఐద్వా తిప్పర్తి మండల నాయకురాలు జంజరాల ఉమా, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు రొట్టెల జానయ్య డివైఎఫ్ఐ నాయకులు శరత్, అంజనేయులు, నవీన్, గణేష్, సైదులు, పర్వతాలు, కోండమ్మ, బద్రమ్మ సైదమ్మ యల్లయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పేరివిజన్ కమిషన్‌ను వెంటనే నియమించాలి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పే రివిజన్ కమిషన్‌ను వెంటనే నియమించాలని ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ సమితి రాష్ట్ర పరిశీలకులు ఎంవీ. గోనరెడ్డి డిమాండ్ చేశారు. పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దార్ల సంయుక్త కార్యచరణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ ఉపాధ్యాయ, పేన్షనర్లు పోషించిన పాత్ర కీలకమైనదని 33 పెన్షనర్ల సంఘాలతో జేఏసీగా ఏర్పడి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదని విమర్శించారు. ఒకటవ పిఆర్సి గడువు ఈనెల 30తో ముగుస్తున్నందున జూలై 1 నుండి నూతన పిఆర్సి ని వెంటనే ప్రకటిస్తు మధ్యంతర భృతిని అమలు చేయాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు. పెన్షనర్ల వివిధ సమస్యల పరిష్కరానికి ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దాడి భాస్కర్‌రెడ్డి, స్పెషల్ టీచర్ల కన్వీనర్ పన్నాల గోపాల్‌రెడ్డి, టాప్రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పాపయ్య, కార్యదర్శి సిహెచ్ పెంటయ్య, డిగ్రీ కాలేజీ రిటైర్డ్ లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బండి రాఘవరెడ్డి, టాప్రా జిల్లా గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి అబ్దుల్ ఖాదర్, మార్కెట్ కమిటీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు పి. వెంకటేశ్వర్లు, టాప్రా రాష్ట్ర కమిటీ సభ్యులు వనం వాణిశ్రీ, కే.రమేష్, రిటైర్డ్ జూనియర్ లెక్చరర్ల సంఘం నాయకులు కాశయ్య, టాప్రా నాయకులు కౌసల్య పాదూరి విద్యాసాగర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సిహెచ్.సోమయ్య పాల్గొన్నారు.

డయాలసిస్‌కు ఆయుర్వేద వైద్యంతో చెక్..!

● బోధిధర్మ ఆయుర్వేద నిర్వాహకులు పండిట్ శ్రీనివాస్



నవతెలంగాణ-మిర్యాలగూడ

డయాలసిస్‌కు ఆయుర్వేదంలో అద్భుతమైన మందులు ఉన్నాయని, దేశం మొత్తం ఇబ్బందులు పడుతున్న డయాలసిస్‌కు ఆయుర్వేద వైద్యంతో చెక్ పెట్టవచ్చని బోధిధర్మ ఆయుర్వేద నిర్వాహకులు పండిట్ శ్రీనివాస్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయుర్వేద వైద్యంతో డయాలసిస్ చేయించుకోకుండా క్రియాటిన్ తగ్గించుకున్న సజ్జల శ్రీనివాస్‌రెడ్డి అనే పేషెంట్‌తో కలిసి విలేకరుల సమావేశంలో పండిట్ శ్రీనివాస్ మాట్లాడారు. సహజంగా ఎవరికైనా కిడ్నీలు ఫెయిల్ అయితే కిడ్నీ మార్పిడి చేయించుకోవడం... డయాలసిస్ చేయించుకోవడమే అందరికీ తెలిసిన వైద్యమార్గం కాగా... ఆయుర్వేద వైద్యంతో డయాలసిస్ చేయించుకోకుండానే క్రియాటిన్ తగ్గించుకునే అద్భుత ఔషధం ఉందన్నారు. కేరళకు చెందిన ఓ మిత్రుని సహకారంతో భగవతి అనే మొక్కతో తయారుచేసిన ఔషధాలతో డయాలసిస్ సమస్యకు స్వస్తి పలకవచ్చన్నారు. అందుకు నిదర్శనమే మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్‌కు చెందిన డయాలసిస్ పేషంట్ శ్రీనివాస్‌రెడ్డి అని చెప్పారు. గడచిన ఐదునెలల నుంచి డయాలసిస్ చేయించుకుంటున్న సజ్జల శ్రీనివాస్‌రెడ్డి 25 రోజుల క్రితం తన వద్దకు రాగా పది రోజులపాటు ఆయుర్వేద ఔషధం ఇవ్వడంతో గడిచిన పదిహేను రోజులుగా డయాలసిస్ చేయించుకోవడం లేదని తెలిపారు. అతనికి క్రియాటిన్ 9.1 ఉండగా ప్రస్తుతం 5.2 కు వచ్చిందన్నారు. డయాలసిస్ పేషెంట్లు ఆరు నెలల పాటు ఆయుర్వేద మందులు వాడితే సమస్య తొలగి సామాన్య జీవితం గడపవచ్చన్నారు. తాను పదిహేను వందల మంది డయాలసిస్ పేషెంట్లకు ఆయుర్వేద చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాల కోసం 7993118769, 9505596430 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పేషెంట్ సజ్జల శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-కేతేపల్లి

కేతేపల్లి మండల సర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగా జరిగింది. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. గ్రామాలలో రేషన్ డీలర్లు ప్రజలకు చక్కర, కిరోసిన్ పంపిణీ చేయకపోయినా చేసినట్లు రికార్డులు చూపిస్తున్నారని సభ్యులు అధికారులను నిలదీశారు. సంబంధిత అధికారులు స్పందిస్తూ మరల జరగకుండా చూసుకుంటామని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. గ్రామాలలో ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కమిటీ సభ్యులు చెప్పారు. కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, ఎంపీడీవో లక్ష్మారెడ్డి, తహసీల్దార్ ఎన్.మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మాధవి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పీవీ గొప్ప బహుభాషా కోవిదుడు



నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

పీవీ నరసింహరావు గొప్ప బహుభాషా కోవిదుడని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మాజీ ప్రధానమంత్రి పీవీ.నరసింహారావు జయంతి సందర్భంగా బుధవారం నల్లగొండలోని గుత్తా క్యాంపు కార్యాలయంలో సుఖేందర్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలుగు రాష్ట్రంలో, తెలంగాణ ప్రాంతంలో జన్మించి భారతదేశానికి ప్రధానమంత్రి అయ్యిన గొప్ప నేత పీవీ.నరసింహారావు అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం పీవీ.నరసింహ రావుని గౌరవించి ఆయన శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, రాజధాని నగరం నడి బొడ్డున ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించిందన్నారు. త్వరలోనే నల్లగొండ పట్టణంలో కూడా పీవీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. పీవీ నరసింహరావుని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, కనగల్ జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం, స్థానిక వార్డు కౌన్సిలర్ యామ కవిత దయాకర్, బీఆర్ఎస్ పార్టీ నేతలు యామ దయాకర్, ఐతగొని స్వామిగౌడ్, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వరరావు, యాదయ్య, హరికృష్ణ, మునాస వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా న్యాయ చట్టాలు

● డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ దీప్తి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రైతులకు అండగా న్యాయ చట్టాలు ఉన్నాయని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ దీప్తి పేర్కొన్నారు. బుధవారం నార్కట్‌పల్లి రైతు వేదిక భవనంలో రైతులకు సంబంధించిన వ్యవసాయ చట్టాలు, సమస్యలు పట్ల డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వరంలో అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనాలు, ఎరువులు పురుగుమందులు ఎంపికలో నాణ్యతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రైతులకు అండగా ఉండేందుకు మండల కేంద్రంలో పారా లీగల్ వాలంటీర్స్ పనిచేస్తున్నారని వివరించారు. అలాగే వ్యవసాయ భూముల సరిహద్దు సమస్యలు పౌతి ద్వారా భూమి మార్పిడి చేసుకునే విధానం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై.గిరి ప్రసాద్, స్థానిక రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ తరుణ్, ఏఈఓ లియాకత్ అలీ, పారా లీగల్ వాలంటీర్స్, రైతులు పాల్గొన్నారు.



ఫ్యాకో మిషన్ ప్రారంభం

● ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కళ్ళజబ్బులకు సంబంధించి శుక్లాలు, క్యాటరాక్ట్ చికిత్సలకు అధునాతన చికిత్సను అందించేందుకు జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల, ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాకో మిషన్‌ను ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రులను ప్రయివేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దుతున్నారని, ఇప్పటికే జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో అనేక అధునాతన వసతులు కల్పించారని పేర్కొన్నారు. పేద, బడుగు, వర్గాలకు కంటికి సంబంధించిన వ్యాధులకు సత్వరం చికిత్స చేయడానికి ఈ మిషన్ ఉపయోగపడుతుందని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మిషన్ ఏర్పాటు చేసినందుకు నల్లగొండ ప్రజల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి దృష్టికి సమస్యలు


వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. నల్లగొండ వైద్య కళాశాలలో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కొండలరావు, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ లచ్చునాయక్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, కౌన్సిలర్లు సమీయొద్దీన్, పబ్బు సందీప్, బోయనపల్లి శ్రీనివాస్, జేరిపోతుల భాస్కర్‌గౌడ్, ఆలకుంట్ల మోహన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిని చేరదీసిన ఐసీడీఎస్ అధికారులు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంకి చెందిన లింగాల లక్ష్మి అనే వృద్ధురాలు కూతుర్లు, కొడుకులు చనిపోవడంతో గత కొంతకాలంగా జిల్లాలో ఉంటూ ఇండ్లలో పని చేసుకుంటూ జీవిస్తూ ఉంది. బుధవారం నిస్సత్తువగా, ఒంటరిగా ప్రభుత్వ ఆస్పత్రిలో కూర్చుని ఉన్న మహిళను చూసి అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు భీమనపల్లి శ్రీకాంత్ 14567 కు ఫోన్ చేయడంతో ఐసీడీఎస్ అధికారిని కృష్ణవేణి ఆదేశాల మేరకు వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి మునగాల నాగిరెడ్డి వృద్ధ మహిళలు చేరదీశారు. టూ టౌన్ ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి సహకారంతో వృద్ధురాలికి కావలసిన సహకారాన్ని అందజేసి వయోవృద్ధుల ఆశ్రమానికి వెళ్లడానికి సిద్ధపడటంతో దేవరకొండలోని మహాలక్ష్మి మహిళా మండలి వృద్ధాశ్రమానికి పంపించారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ నిర్వాహకులు మందాకిని సునీల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
గురువారం 29 జూన్ 2023

జోరుగా నాటు సారా విక్రయాలు

- తాగుడుకు బానిసలై, చిన్నాభిన్నమవుతున్న కుటుంబాలు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ -తుంగతుర్తి



పచ్చని పల్లెల్లో నాటుసారా ఏరులై పారుతుంది... సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా నియోజకవర్గంలోని మండలాల్లో గత కొంతకాలంగా జోరుగా సారావిక్రయాలు జరుగుతున్నా... మామూళ్ల మత్తులో మునిగిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు మహిళలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడుంబా తయారీ,అమ్మకాలను అరికట్టేందుకు.... తీసుకొచ్చిన పునరావాస పథకం ఆశించిన స్థాయిలో ఫలితాన్ని ఇవ్వడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.నిజానికి గుడుంబా తయారుచేసి అమ్మేవారి కోసమే,ఈ పునరావాస పథకాన్ని ప్రభుత్వం 2017 అక్టోబర్ 28న ప్రవేశపెట్టి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు కృషి చేసింది,దీని ద్వారా సరైన లబ్ధి లేకపోవడంతో తిరిగి పాత జీవితానికి మొగ్గు చూపుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నాటుసారా నిరోధించడానికి ప్రత్యేకంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో,విస్తృతంగా దాడులు నిర్వహించి నాటు సారాను నిర్మూలించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు మాత్రం దాడులు నిర్వహించడం లేదు.బెల్లం,పట్టిక విక్రయించే వారి నుండి,గుడుంబా తయారీదారుల నుండి నెలసరి ముడుపులు తీసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు ఆవాస ప్రాంతాల నుండి వందలాది లీటర్ల నాటు సారాను మండల కేంద్రాలకు గ్రామాలకు తీసుకువచ్చి అమ్మడం జరుగుతుంది.బెల్ట్ షాపుల మాటున,మిల్లుల వద్ద,లేబర్ ఎక్కువగా పనిచేసే ప్రదేశాలలో స్థావరాలను ఏర్పాటు చేసుకొని తమ వ్యాపారాన్ని మూడు గ్లాసులు ఆరు సీసాలుగా సాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.సారా తయారీలో బెల్లం, పటిక తో పాటు యూరియా, అమ్మోనియా,టాబ్లెట్లు చెట్లనుండి తీసిన కొన్ని రసాయనాలు కలిపి తయారు చేయడం వలన సారాకు బానిసైన వ్యక్తుల ఊపిరితిత్తులు పాడవడం, క్యాన్సర్, అల్సర్ వంటి మరెన్నో సమస్యలకు దారితీస్తున్నాయి. తాగిన మైకంలో వీధిలో వచ్చి పోయే వారిని వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం గుడుంబా అమ్మే వ్యక్తులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయమని చెబుతున్న సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నారు.ఎక్సైజ్ శాఖ లోని సిబ్బంది దాడుల సమాచారాన్ని ముందుగానే సారా అమ్మేవారికి చేరవేయడం జరుగుతుంది.దీని ద్వారా లక్షలు చెల్లించి బార్లు రెస్టారెంట్లు నిర్వహిస్తున్న వారికి టార్గెట్ పూర్తికాక నష్టాలు ఊబిలో కూరుకుపోతున్నారు.ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని గ్రామాలలో గుడుంబా విక్రయాలను నిర్మూలించాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ- నేరేడుచర్ల

మండలంలోని దిర్శంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ప్రభుత్వం అందజేస్తున్న నోటుపుస్తకాలను జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య,పాఠశాల ఎస్ఎంసీ చైర్మెన్ వరాల కిరణ్మయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి పలు సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగపర్చుకుని చదువుల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు వి శ్రీనివాసరావు, ఎఅశోక్ కుమార్, ఎస్ విజయ్ కుమార్, శంకర్, వెంకటకృష్ణ ,షేక్ షబీనా పాల్గొన్నారు.

త్యాగానికినిర్వచనం బక్రీద్ పండుగ

- సర్వమత సమ్మేళనాలకు తెలంగాణాప్రతీక
- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



త్యాగానికి ప్రతీక బక్రీద్(ఈదుల్ అజ్ హా) పర్వదినమని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. భక్తి,త్యాగం,కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను బక్రీద్ పండుగ ప్రజల్లో పెంపొందిస్తుందని తెలిపారు. అటువంటి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. సకల మత విశ్వాసాలను, సాంప్రదాయాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద పీట వేశారని ఆయన చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు సమైక్యంగా జీవించేలా గంగా ,జమునా, తహజీబ్ ను కాపాడుకుంటూ రాష్ట్రంలో ఆధ్యాత్మిక పరంపరను కొన సాగిస్తున్నామన్నారు.దేశానికే ఆదర్శవంతమైన లౌకిక ఆధ్యాత్మిక కార్యాచరణ రాష్ట్రంలో అమలు అవుతుందని పేర్కొన్నారు. ఇస్లాం సహా మైనారిటీ మతస్తుల అభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మునగాల



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని సీఐటీయూయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చుల కూర స్వరాజ్యం డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీఓకు సమ్మె నోటీసులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చెయ్యాలని, పంచా యతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంపు చేయాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కరోబార్ బిల్ కలెక్టర్ల ను సహాయ కార్యదర్శు లుగా నియ మించాలని,పి ఆర్ సి లో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయితీ సిబ్బందికి రూ 19,500 లు చెల్లించాలని కోరారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాల ని, ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వా లని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, రాములమ్మ, మౌనిక, మామిడి వెంకన్న, శ్రీను, రఘు, బజారు, ముత్తయ్య, వీరబాబు, సైదు లు, నాగరాజు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-నాగారం

అకాల వర్షానికి దెబ్బతిన్న రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియం కుమార్ అన్నారు. బుధవారం నాగారంమండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్న రైతులకు పదివేల రూపాయలు ఇస్తానని చెప్పి నెలలు గడుస్తున్న నేటికీ చిల్లి గవ్వ ఇవ్వకపోవడం బాధాకరమని విమర్శించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రకటనకే పరిమితం అవుతుందన్నారు. వెంటనే రైతులకు ప్రకటించిన 10000 రూపాయల నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల నాయకులు గుడిపూడి వెంకటేశ్వర్లు, కందే బిక్షం, అంజయ్య, పద్మ, వెంకన్న, యాదమ్మ రమేష తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-4 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- ఇన్‌చార్జి డీఆర్ఓ రాజేంద్ర కుమార్

నవతెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

జులై1న గ్రూప్-4 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఇన్‌చార్జి డీఆర్ఓ రాజేంద్ర కుమార్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్లు, లైజనింగ్, పోలీస్ అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌తో కలసి మాట్లాడుతూ జిల్లాలో పరీక్షల నిర్వహణకు 97 కేంద్రాలు ఏర్పాటు చేయగా, వాటిని 22 రూట్లుగా విభజించామన్నారు. పరీక్షల నిర్వహణకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లు, లైజనింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లను నిబద్ధతతో ఎక్కడకూడా ఇబ్బందులు కలగకుండా పనిచేయాలని సూచించారు. జిల్లాలో 30315 మంది అభ్యర్థులు పరీక్ష లు రాయనున్నారని, పరీక్ష ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 నుంచి సాయం త్రం 5గంటల వరకు ఉంటుందన్నారు. సూర్యాపేట 42 కేంద్రాలు చేవేముల 1 కేంద్రా లలో 12823 మంది, ఆత్మకూరు 1,నూతనకల్ 2 కేంద్రాలలో 792 మంది, పెన్ పహాడ్ 1, గరిడేపల్లి 1 కేంద్రాలలో 576, నేరేడు చర్ల లో 5 కేంద్రాలలో 1296 మంది, చిలుకూరు 3, హుజూర్ నగర్ 7 కేంద్రాలలో 3504, మునగాల1, నడిగూడెం 1, కోదాడ 23, అనంతగిరి1, చిలుకూరు 1, కేంద్రాలలో 9072 మంది, తిరుమలగిరి 2 కేంద్రాలలో 624 మంది అలాగే తుంగతుర్తి 5 కేంద్రాలలో 1608 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఇన్విజిలేటర్లకు ముందుగా అవగాహన సమావేశం ఏర్పాటు చేసి నిబంధన లను వివరించాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోనికి సెల్ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేద న్నారు. అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించి రావాలని, ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లను కూడా అనుమతించవద్దన్నారు. పరీక్షా కేంద్రంలోని హాల్ టికెట్, ఐడీ కార్డ్ లేకుండా ఎవ్వరి నీ అనుమతించవద్దన్నారు. ముందుగా తహసీల్దార్లు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి వసతులను పరిశీలించాలన్నారు. అన్ని కేంద్రాలలో కూడా 1202 సి.సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.దివ్యాంగ అభ్యర్థుల కోసం భవనంలో కింద ఫ్లోర్ లో ఉన్న గదులను కేటాయించాలని సూచించారు. అన్ని కేంద్రాలలో మౌలిక వసతులు తప్పక ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఈ ఓ అశోక్, టీఎస్ పి ఎస్ సి అధికారి చైతన్య గౌడ్, ఆర్డీఓ కిషోర్ కుమార్, డిఎస్పీ నాగభూషణం, వెంకటేశ్వర రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని టాప్రా సంఘం రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్.సోమయ్య, పెన్షనర్స్ జేఏసీ జిల్లా కో ఆర్డినేటర్ ఎస్.యాదయ్య డిమాండ్ చేశారు.ఎ. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ల సమస్యలుపరిష్కరించాలని కోరుతూ పెన్షనర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలలో పెన్షనర్లకు నగదు రహిత చికిత్స వర్తింపజేయాలన్నారు. వచ్చే నెల 12న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌కు ఎదుట మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం నాయకులు బెడిద సోమయ్య, మల్లు వెంకట్రాంరెడ్డి, ముత్తినేని నారాయణ, మన్నె యాదగిరి, గడ్డం వెంకట్‌రెడ్డి, జి.భిక్షపతి, డి.రాములు, దాసరి వెంకన్నయాదవ్, హసన్‌అలీ, వై.అంజయ్య, ఆర్.కృష్ణయ్య, సత్తయ్య, ఎన్‌వి సత్యనారాయణ, టి.శేఖర్, బిఆర్ భూషన్, శివరామయ్య, జానకిరాములు, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగానణ-మఠంపల్లి



మూడునెలలకు ఒక్కసారిజరిగే మండల ప్రజాపరిషత్ సర్వసభ్యసంవేశం బుధవారం ఎంపీపీ మూడవత్ పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు మాట్లాడుతూ వానాకాలం సీజన్ వచ్చిందని రైతులకు విత్తనాలు, ఎరువులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని వ్యవసాయ అధికారులను కోరారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ జగన్‌నాయక్, సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవోజానకి రాములు, తహశీల్దార్ సాయగౌడ్, ఎంఈఓ ఛత్రు నాయక్, వెటర్నరీ డాక్టర్ కట్టెల శంకర్, ఏపీవో ఉమా, ఏపిఎం సౌజన్య, సర్పంచులు మన్నెం శ్రీనివాసరెడ్డి, కోలాహలం లక్ష్మీనరసింహ రాజు, జోజప్ప, గోవిందు, ఎంపీటీసీలు నరసింహారావు, సిహెచ్ నాగిరెడ్డి, సైదా కుమారి, కాశయ్య, అధికారులు పాల్గొన్నారు.

ముత్తవరపు రాములమ్మ మృతి బాధాకరం

నవతెలంగాణ-కోదాదరూరల్

ముత్తవరపు రాములమ్మ మృతి బాధాకరమని ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ముత్తవరపు రాములమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆమె దశదిన కర్మ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి, యువజన నాయకులు బొల్లం కళ్యాణ్ యాదవ్ పాల్గొని నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గంటా శ్రీనివాసరావు, కర్లపూడి వీరబాబు, జిల్లా కృష్ణవేణు, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జిల్లా బోసుబాబు, ఓర్సు గోపి, వత్సవాయి పుల్లయ్య, జిల్లేపల్లి మాధవరావు, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- 3న కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి
- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతే



అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జులై 3న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాకు పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వేలాదిమంది పేద ప్రజలు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేదలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కావాలని వేళల్లో అడుగుతుంటే ప్రభుత్వం వందల్లో ఇండ్లను నిర్మిస్తుందని విమర్శించారు. ఇంటి స్థలం ఉన్న నిరుపేదలకు గృహలక్ష్మి పథకం కింద ఐదు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. . ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ములుకూరి గోపాల్ రెడ్డి, సిఐటియు మండల నాయకులు గుంట గాని ఏసు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చర్లపల్లి మల్లయ్య, గిరిజన సంఘం మండల కార్యదర్శి బానోతు లచ్చిరాం నాయక్, ఐద్వా మండల నాయకురాలు చర్లపల్లి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మీ రూ. 5లక్షలకు పెంచాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



గృహలక్ష్మి పథకంలో ఇస్తున్న 3లక్షల ను 5 లక్షలకు పెంచాలని, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంకు తండాలో నిర్వహించిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో జీవనోపాధి కోసం వివిధ గ్రామాలనుండి నుండి వలస వచ్చి వేలాది మంది అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నారని, గత 20 సంవత్సరాలుగా పేదలకు ఎక్కడ ఇంటి స్థలం ప్రభుత్వం కొనుగోలు చేసి పంపిణీ చేయలేదని అనేకచోట్ల ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్న పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఎంతో ఆర్భాటంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లాటరీ తీసి లబ్ధిదారుల ఎంపిక చేసిన నేటికీ వారికి స్వాధీనపరచలేదని అన్నారు. కొన్ని గ్రామాల్లో నిర్మించిన డబల్ బెడ్రూమ్ ఇల్లు శిథిలావస్థకు చేరుతున్న వాటిని పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. 1995లో ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ఇండస్థలాల కోసం పంచిన భూమిని పల్లె ప్రకృతి వనాలు ,డంపింగ్ యార్డులు, స్మశాన వాటిక ల పేరుతో పేదల నుండి ప్రభుత్వం గుంజుకుంటుందని ఆరోపించారు. ఇండ్ల స్థలాల కోసం అవసరమైన భూమిని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లాటరీ ద్వారా ఎంపిక చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు వెంటనే స్వాధీనపరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మిర్యాలగూడ మండల కార్యదర్శి రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిల్లుట్ల సైదులు, కోట్ల శ్రీనివాసరెడ్డి, గోవిందరెడ్డి, బాబునాయక్, పొదిల శ్రీను, కన్నెకంటి రామకృష్ణ, నాగేశ్వరావు, మంగ, ద్రోణాచారి, పర్వతం లింగయ్య, శాఖ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి చరిత్ర మార్చిన నాయకుడు గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ-తిరుమలగిరి



అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గ చరిత్రను మార్చిన గొప్ప నాయకుడిగా తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ పేరొందాడని బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా యూత్ నాయకులు ప్రవీణ్ కందుకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ ఏర్పడ్డ దగ్గర నుండి అభివృద్ధికి నోచుకోని ప్రాంతంగా మిగిలిపోగా తెలుగుదేశం, కాంగ్రెస్ , ఎర్రజెండా పార్టీలు అధికారంలోకి వచ్చిన నియోజకవర్గ ప్రజలను, సమస్యలను, అభివృద్ధిని గాలికి వదిలేసి ఆడంబరాల మీద దృష్టి పెట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదటిసారిగా విద్యార్థి నాయకుడిగా అవకాశం వచ్చి శాసనసభ్యులైన తరువాత అభివృద్ధియే పరమావధిగా ప్రజల మన్ననలు పొంది రెండవసారి కూడా గెలిచి ఊరువాడ తండా మారుమూల ప్రాంతాలకు కూడా అనునిత్యం వెళుతూ వారి బాగోగుల మీద దృష్టి పెడితూ ఈ తొమ్మిదేండ్లలో సుమారు రూ.5450 కోట్లు తీసుకొచ్చి నియోజకవర్గం అభివృద్ధి పరచిన నాయకుడిగా గాదరి కిషోర్ కుమార్ మిగిలిపోయారన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా మూడోసారి గంటాపదంగా హ్యాట్రిక్ వీరుడు గాదరి కిషోర్ ని గెలిపించుకోవడమే తమ ఎజెండాగా ప్రజలు ఎప్పుడో నిర్ధారించుకోవడం ఇక్కడ గమనార్హం అని తెలిపారు. ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు పొలిటికల్ యూత్ ఐకాన్ డాక్టర్ గాదరి కిశోర్ గారి అధ్యక్షతన తుంగతుర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ గౌరవ ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఈరోజు తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసే తుంగతుర్తి ప్రగతి నివేదన సభకు భారీ ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి

- ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్

నవతెలంగాణ-తుంగతుర్తి



అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం చేపడుతున్న పథకాలను అమలయ్యేలా చూడాలని, అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో విద్యుత్ కోతలు, లోవోల్టేజీ సమస్య అధికంగా ఉందని, తరచూ విద్యుత్ అంతరాయం కలుగుతుందని పలువురు సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చారు. మన ఊరు, మన బడి కార్యక్రమ పురోగతిపై మండలంలోని ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఎంఈఓకు సూచించారు. గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టాలని, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు. గ్రామాల్లో మిషన్ భగీరథ ట్యాంకులకు నీరు రావడంలేదని స్థానిక సర్పంచులు కోరగా మిషన్ భగీరథ సమస్యలను అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. రైతుల పంట పొలాల్లో ఉన్న స్తంభాల కరెంటు తీగలను సరిచేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నా ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. రానున్న రోజుల్లో హరితహారంలో భాగంగా విరివిగా మొక్కలు నాటి భావితరాల మనుగడ సాధనకు కృషి చేయాలని కోరారు. మండలంలో మూడు నెలలకు ఒకసారి చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించేందుకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తూ ఉంటారు. అలాంటి సమావేశానికి అధికారులు డుమ్మా కొట్టడంతో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సమావేశానికి సంబంధిత అధికారులు గైర్హాజరై, దిగువస్థాయి సిబ్బందిని పంపించడంపై సభ్యులు మండిపడ్డారు. వచ్చిన వారు కూడా సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గైర్హాజరైన అధికారులపై చర్యలకు తీర్మానించి, కలెక్టర్‌కు సిఫార్సు చేయాలని ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్‌కు సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, సర్పంచులు నల్లు రామచంద్రారెడ్డి, యాకునాయక్, మిట్టగడుపుల అనోక్, మామిడి వెంకన్న, చందా వెంకన్న, ఎంపీటీసీలు కేతిరెడ్డి లత విజయ్ కుమార్‌రెడ్డి, అంగోత్ నరేష్, గుండగాని వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలి

- డిమాండ్లు అమలు చేయకుంటే జులై 6 నుండి సమ్మె
- జేఏసీ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ

నవతెలంగాణ-కోదాడరూరల్



గ్రామపంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని జేఏసీ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో విజయశ్రీకి సమ్మె నోటీసును గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలని, పిఆర్సీలో నిర్ణయించిన బేసిక్ వేతనం 19 వేల రూపాయలు చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 రూపాయలు, పంపు ఆపరేటర్లకు, ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్ లకు 19500 రూపాయల జీతం నిర్ణయించాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని, జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలన్నింటిని యధావిధిగా కొనసాగించాలన్నారు. జీపీ కార్మికుల వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె నోటీసులు పెట్టిన డిమాండ్లు పరిష్కరించకపోతే జులై 6 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్తయ్య, లింగయ్య రామారావు, సైదా, శ్రీను, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ రాకతో...

అభివృద్ధి పథంలో తిరుమలగిరి 14 అవార్డు

నవతెలంగాణ - తిరుమలగిరి

రాష్ట్ర ఐటీ పరిశ్రమలు మరియు మున్సిపల్ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా మున్సిపల్ కేంద్రంలోని14వ వార్డులో నూతనంగా నిర్మించే పురపాలక భవనం ఇండోర్ స్టేడియం ఇంటిగ్రేటెడ్ మల్టీ లెవెల్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ లకు నేడు శంకుస్థాపనలు చేయనున్నారు.ఈ అభివృద్ధి నిర్మాణాలతో 14వ వార్డు వాణిజ్యపరంగా ఎంతగానో అభివృద్ధి చెందనుంది. రానున్న రోజుల్లో ఈ వార్డు వ్యాపార పరంగా ఆర్థికంగా పెట్టుబడులు పెట్టే ప్రాంతంగ మారనుంది. ఈ వార్డు పరిధిలో వినాయకుని గుడి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పురపాలక భవనం ,ఇండోర్ స్టేడియం లను నిర్మించనున్నారు. వ్యవసాయ మార్కెట్ లోని కొంత భాగంలో ఇంటిగ్రేటెడ్ మల్టీ లెవెల్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ను నిర్మించనున్నారు. ప్రజల సౌలభ్యం కోసం ఈ నిర్మాణాలను సూర్యాపేట జనగామ జాతీయ రహదారి వెంబడి నిర్మించనున్నారు.ఇవి కాక కేటీఆర్ చేతుల మీదుగా వివిధ వార్డుల్లో డంపింగ్ యార్డ్, రోడ్స్, డ్రైన్స్, కల్వర్టు ల నిర్మాణం, కమ్యూనిటీ హాల్, బతుకమ్మ ఘాట్ లకు ,అమృత్ స్కీమ్ తాగునీటి సరఫరా పైప్ లైన్ల నిర్మాణం శంకుస్థాపనలు చేయనున్నారు.

ఎమ్మెల్యే చొరవతోనే అభివృద్ధి కార్యక్రమాలు

మహేశ్వరం సందీప్ జయరాం నేత



ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చొరవతోనే ప్రజల సౌలభ్యం కోసం అందరికీ అందుబాటులో ఉండే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను 14వ వార్డులో ఏర్పాటు చేశారని 14వ వార్డు బీఆర్ఎస్ ఇన్‌చార్జి మహేశ్వరం సందీప్ జయరాం నేత అన్నారు.ఈ నిర్మాణాలతో 14వ వార్డు ఆర్థికంగా వ్యాపారపరంగా తిరుమలగిరి మున్సిపాలిటీలో ఎదగనుందని ఆయన తెలిపారు.

పెన్‌పహాడ్ ఇన్‌చార్జి ఎస్ఐగా మధునాయుడు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



పెన్‌పహాడ్ ఇన్‌చార్జి ఎస్ఐగా పసుపులేటి మధునాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా పెన్‌పహాడ్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బత్తిని శ్రీకాంత్ గౌడ్ నల్లగొండ జిల్లా కేతపల్లి మండలానికి ఇటీవల బదిలీపై వెళ్లిన విషయం విధితమే. ఆయన స్థానంలో చివ్వెంల ఎస్ఐ-2గా విధులు నిర్వహిస్తున్న మధునాయుడు పెన్‌పహాడ్ స్టేషన్‌లో రిపోర్ట్ చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

IN THE COURT OF HON'BLE X ADDI CHIEF JUDGE CUM MACT CITY CIVIL COURT AT:HYDERABAD
O.P.NO.1225 OF 2022

Between
Varakantham Uma . ...Petitioner
And
Dasari Sairam. ....Respondents

To,
1. Dasari Sairam S/o Guruswamy, Aged about: 27 years, Occ: Driver, R/o. H.No.4-9.Thallamalkapuram,Garidepally, Suryapet-51 8204 ....D1

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 18/07/2023.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
VENKATESHWARA RAO, BALL.B., Advocate,
H.No.9-52/4, Bandi Sathaiah colony. Behind Uppal bus Depot, Uppal, Hyderabad, T.S.

IN THE COURT OF HON'BLE X ADDI CHIEF JUDGE CUM MACT CITY CIVIL COURT AT:HYDERABAD
O.P.NO.1226 OF 2022

Between
Theepi Reddy Hema Reddy ....Petitioner
And
Dasari Sairam. ....Respondents

To,
1. Dasari Sairam S/o Guruswamy, Aged about: 27 years, Occ: Driver, R/o. H.No. 4-9.Thallamalkapuram,Garidepally, Suryapet-51 8204 ....D1

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 18/07/2023.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
VENKATESHWARA RAO, BALL.B., Advocate,
H.No.9-52/4, Bandi Sathaiah colony. Behind Uppal bus Depot, Uppal, Hyderabad

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
గురువారం 29 జూన్ 2023

బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని మైనార్టీ సోదరులకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ బుధవారం ఒక ప్రకటనలో బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

'అప్పుల రాష్ట్రంగా మార్చిన ముఖ్యమంత్రి కేసీఆర్'

నవతెలంగాణ- ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని , దశాబ్ది ఉత్సవాలతో, మహారాష్ట్ర యాత్రల పేరుతో ప్రజాధనం ముఖ్యమంత్రి కేసీఆర్ వృథా చేస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి,సంక్షేమ పథకాలు ఇంకా కండ్ల ముందే కానిపిస్తున్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు.

రైతు బంధు రైతులకు భరోసా

నవతెలంగాణ- ఆలేరుటౌన్

రైతుబంధు రైతులకు భరోసా అని జిల్లా ఆర్టీఏ సభ్యులు పంతం కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు ఆర్థిక ఇబ్బందులు లేకుండా పంటలు పండించుకునేందుకు ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేయడం సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంటల సాగుకు ఆర్థిక సాయం అందించినందుకు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.



మాజీ ప్రధాని పివి.నరసింహారావు జయంతి

నవతెలంగాణ- రామన్నపేట

దేశ మాజీ ప్రధాని పివి.నరసింహారావు జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్, రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ , ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకు శివ, మండల కిసాన్ సేల్ అధ్యక్షులు మొహమ్మద్ ఎజాస్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ మహబూబ్ అలీ, మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జానీ, మండల కాంగ్రెస్ నాయకులు అంకతి యుగంధర్, నోముల లింగస్వామి, కంచి మల్లేష్, మొహమ్మద్ సలీం, మొహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

. సుద్దాల పాల సంఘం చైర్మెన్‌గా మల్లేశ్

నవతెలంగాణ-గుండాల

మండలంలోని సుద్దాల గ్రామంలో బుధవారం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలు నిర్వహించగా బీఆర్ఎస్‌కు చెందిన బండ మల్లేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు డైరెక్టర్ స్థానాలకు పోలింగ్ నిర్వహించగా రెండింటిని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు తోటకూరి రమేష్,మలిపెద్ది మాధవరెడ్డి గెలుపొందారు. అనంతరం నూతన చైర్మెన్,డైరెక్టర్ లను శాలువాలతో సన్మానించి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ గడ్డమీది పాండరి గౌడ్ నాయకులు ఎగమాటి సాగర్ రెడ్డి,కొండపల్లి మొగులాల్,కాసం నగేష్,మహెూదయ్,వేణు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లి పాల సంఘం చైర్మెన్‌గా రమేష్



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బుధవారం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలు నిర్వహించగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పబ్బ రమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మూడు డైరెక్టర్ స్థానాలకు పోలింగ్ నిర్వహించగా రెండింటిని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఈదునూరి యాదయ్య,గవ్వల గంగరాజు,ఒక డైరెక్టర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వట్టిపల్లి శ్రీశైలం గెలుపొందారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బండారి శ్రీనివాస్ నాయకులు ఊట్ల శ్రీనివాస్,మేడ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరు పాలసంఘం చైర్మెన్‌గా సురేష్

ఆలేరురూరల్ : మండలంలోని కొల్లూరు గ్రామంలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ఎన్నికలు బుధవారం నిర్వహించగా పాల సంఘం చైర్మెన్‌గా దార సురేష్ ఎన్నికయ్యారు. నూతన డైరెక్టర్లుగా అచ్చిని బిక్షపతి గ్యాలపాక సాంబులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరికొప్పుల కిష్టయ్య ,యువజన విభాగం మండల అధ్యక్షులు ఐలి కృష్ణ ,నాయకులు గాజుల చంద్రయ్య , గ్యాదపాక మధు ,యాదగిరి ,గాజుల నరసయ్య, కోటగిరి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



సురభి పాల సొసైటీ చైర్మెన్‌గా నాగరాజు

మండలంలోని రాఘవపురం, కొలనుపాక గ్రామాలలో సురభి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలు బుధవారం నిర్వహించగా చైర్మెన్‌గా గడ్డం నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా కాయితి వెంకట నరసింహారెడ్డి ,బొంకూరు సంతోష్‌లను ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాధవరెడ్డి నియామక పత్రం అందజేశారు. అనంతరం సంఘం సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సాయిగూడెం మదర్ డెయిరీ చైర్మెన్‌గా లక్ష్మారెడ్డి



ఆలేరుటౌన్ : ఆలేరు మున్సిపాలిటీ రెండో వార్డు సాయిగూడెంలో పాల ఉత్పత్తి దారుల సంఘం ఎన్నికలు బుధవారం నిర్వహించారు. చైర్మెన్‌గా కొమ్ముల లక్ష్మారెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, బాలరాజు పాడి రైతులు పాల్గొన్నారు.

వెల్వర్తి పాల సహకార సంఘ చైర్మెన్‌గా క్రిష్ణ

వలిగొండరూరల్ : మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో బుధవారం జరిగిన పాల సహకార సంఘం ఎన్నికల్లో మెజార్టీ సభ్యులచే మందుల క్రిష్ణని చైర్మెన్‌గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ బూడిద పాపయ్య, మారబోయిన పరశురాం, డైరెక్టర్లు నారీ ముత్యాలు, కల్వల లింగస్వామి, కల్యారి బాలకృష్ణ, ఉక్కుర్తి బాలయ్య, గాడిపెల్లి యాదగిరి, చెవ్వ రేణుక, గాడిపెల్లి సుజాత, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కలుకూరి రాములు, మత్స్యశాఖ చైర్మెన్ చెవ్వ వెంకటేశం, విద్యాశాఖ చైర్మన్ కడవేరి యాదగిరి, దేవాలయ శాఖ చైర్మెన్‌నానామాల ఉప్పలయ్య, బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు పిట్టల కుమార్, బూడిద స్వామి ప్రధాన కార్యదర్శి, నాగిల్ల యాదగిరి, యూత్ అధ్యక్షులు మల్లం నరేష్ తదితరులు పాల్గొన్నారు..

కుట్టు మిషన్ పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్



సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం ఆర్థికంగా వెనుకబడిన మహిళకు సంస్థ అధ్యక్షులు బొట్ల సంపత్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల సత్యం, అయిత వెంకటేష్ , పసుపునూరి వీరేశం, చోల్లేటి ప్రకాష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మధు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలోఇటీవల అనారోగ్యంతో చనిపోయిన దయ్యాల మధు కుటుంబానికి బుధశారం మిత్ర బృందం రూ.12వేల ఆర్థిక సహాయం అందజేశారు. మధు చిత్రపటానికి పూమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి, రామచంద్రం, ఆజాపాష, సురేష్ తదితరులు ఉన్నారు.

వలిగొండరూరల్ : మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో పోలేపల్లి ఈశ్వర్ బుధవారం నాడు మరణించారు. వీరి కుటుంబానికి గ్రామ మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5000రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిపి(ఐ)ఎం నాయకులు కొండే కిష్టయ్య, మంగ బాలయ్య,ఉప్పలయ్య లు పాల్గొన్నారు.

అందరి సహకారంతో జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



నవతెలంగాణ- భువనగిరిరూరల్

అందరి సహకారంతో జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. అదనపు కలెక్టర్‌గా దీపక్ తివారీ జిల్లాకి వచ్చి బుధవారం నాటికి రెండేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది ఆయన్ను కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ నేతృత్వంలో ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో క్షేత్ర స్థాయి నుండి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా జరుగుతున్నాయని అన్నారు. మండల స్థాయి అధికారులతో పాటు మండల స్పెషల్ ఆఫీసర్లను భాగస్వామ్యం చేయడంతో జిల్లాలోని 421 గ్రామ పంచాయతీలు, 17 మండలాలు, 6 మున్సిపాలిటీలలో క్షేత్రస్థాయి నుండి సంక్షేమ కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా నిర్వహించబడుతున్నాయని, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామసీమలలో, మున్సిపాలిటీలలో మౌళిక సదుపాయాలు పెరిగాయని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా పచ్చదనం పెరిగిందని, ట్రాక్టర్స్ ట్రాలీల ఏర్పాటుతో పారిశుధ్యం పనులు నిరాటంకంగా సాగుతున్నాయని అన్నారు. సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన (సాగి) కింద మౌలిక వసతులు, కనీస జీవన సదుపాయాల కల్పనలో దేశంలోనే వడపర్తి, కొలనుపాక గ్రామాలు మొదటిగా నిలిచాయన్నారు. వడపర్తి గ్రామంలో వంద శాతం సురక్ష బీమా చేయించడం జరిగిందన్నారు. బయట రాష్ట్రాల సాగి నోడల్ ఆఫీసర్ బృందాలు ఈ గ్రామాలను సందర్శించి స్టడీ చేశారని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో అందరి సహకారం మరువలేనిదన్నారు. జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి దత్తత గ్రామం వాసాలమర్రిలో అభివృద్ధి కార్యక్రమాలను దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారని, అలాగే పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల పనులలో భాగంగా స్థల సేకరణలు పూర్తి చేసి వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు సకాలంలో పూర్తి చేయడంలో, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, రైతువేదికల నిర్మాణ పనులలో ముఖ్యపాత్ర వహించారని తెలిపారు. అతి కొద్ది సమయంలో జిల్లా అన్ని రంగాల్లోనూ ముందుండేలా చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పెన్షనర్స్ నిరసన

నవతెలంగాణ- భువనగిరిరూరల్

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెన్షనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ పెన్షనర్లకు ప్రతినెలా 1వ తేదీన పెన్షన్లు అందజేయాలని, ఈ హెచ్ ఏస్ అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో ఆమోదించాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో బండారు రవివర్ధన్, కడారు రమేష్ బాబు, బొమ్మ కంటి బాలరాజు, బుగ్గయ్య ,డి.బాల నర్సయ్య ,ఎం .బాలేశ్వర్ ,డి.నరసయ్య, జి.జగన్ మోహన్, జి.సతీష్ ,వై.పురుషోత్తం రెడ్డి, జి.లక్ష్మీనారాయణ,వి యాదగిరి , బాల బాలకిషన్ , శంకర్ రెడ్డి, బాల్ రెడ్డి, కే బిక్షపతి , ఎం.సాంబయ్య గౌడ్, ఎన్ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌ను బలోపేతం చేయాలి

- సీఐటీయూజిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి



నవతెలంగాణ -సంస్థ నారాయణపురం

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి కోరారు.బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐసీడీఎస్ కు ప్రమాదకరమైన 2020 నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలన్నారు.2017 నుండి అంగన్వాడీ ఉద్యోగులకు టీఏ,డీఏ చెల్లించక పోవడం దురదృష్టకరమన్నారు.2018లో కేంద్రం పెంచిన వేతనాలు నేటికీ చెల్లించడం లేదన్నారు. అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జులై 10న ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా 10కే వాక్ ,అనంతరం కలెక్టర్ ఆఫీస్‌ల వద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్లు ఎస్. విజయలక్ష్మి,బి.వసంత,ఆర్.జ్యోతి,టీ. విజయలక్ష్మి, నిరూపమ, కే.సరోజ, టీ.మాధవి, ఏ.సావిత్రి, జి.రాణమ్మ, కే.శశికళ తదితరులు ఉన్నారు.

గొలనుకొండలో విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ- ఆలేరు రూరల్



మండలంలోని గొలనుకొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఆర్‌సీ పారా జిల్లా టీం లీడర్ మమత విద్యార్థులకు చైల్డ్ మ్యారేజ్ చైల్డ్ లేబర్స్, డ్రాపౌట్స్ బెగ్గింగ్, అక్రమ రవాణాలపై అవగాహన కల్పించారు .పాఠశాలలో ఎదుర్కొంటున్న పిల్లల సమస్యల గురించి క్లబ్ మీటింగ్‌లో చర్చించారు. ఎలాంటి సమస్యలు పిల్లలకు రాకుండా చూసుకుంటామని గ్రామ సర్పంచ్ బైరపాక లక్ష్మి తెలిపారు .పిల్లలకు వంట గదులు లేదని స్కూల్ విద్యార్థులకు పది రోజుల్లో నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేష్, గైడెర్ టీచర్ పూల నాగయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మేకల దొంగలు అరెస్ట్



నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

ఇద్దరు మేకల దొంగలను అరెస్టు చేసి కోర్టుకు హాజరపరిచినట్టు చౌటుప్పల్ రూరల్ సీఐ మహేష్ తెలిపారు.బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాఘవేందర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. . బుధవారం మండల కేంద్రంలో ఎస్సై రాఘవేంద్ర పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా టీఎస్ 11 యూసి 2851 నెంబర్ గల బజాజ్ ఆటో డ్రైవర్ పోలీసులను చూసి ఆటో ఆపమన్నా ఆపకుండా అనుమానాస్పదంగా పరారీ అయ్యేందుకు ప్రయత్నించారు. పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. అందులో మూడు మేకలు ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులు పూర్తి స్థాయిలో విచారించగా మండలంలోని చిల్లాపురం గ్రామానికి చెందిన లింగంపల్లి నరేష్(19),మేకల రామకృష్ణ(21) మేకలను అపహరిస్తున్నట్టు తెలింది. నిందితుల వద్ద నుండి 3 మేకలు,ఆటో, రూ.లక్ష నగదు స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరపరిచారు. నిందితులు గతంలో రంగారెడ్డి జిల్లా మంచాల పోలీస్ స్టేషన్, నల్లగొండ జిల్లా మర్రిగూడెం పోలీస్ స్టేషన్, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో నేరాలకు పాల్పడినట్లు కేసులు ఉన్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర,చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్యకు వివరించగా దొంగలను అదుపులోకి తీసుకున్నందుకు ఎస్సై రాఘవేందర్ తో పాటు అందులో పాల్గొన్న పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్యాంసుందర్ రెడ్డి చంద్రశేఖర్ లింగారెడ్డి డేనియల్ మార్క్ కృష్ణలను అభినందించారు.

యాదవ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్షులుగా పుట్ట వీరేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సిరబోయిన వెంకటేష్ యాదవ్



నవతెలంగాణ- భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ జిల్లా కమిటీ సమావేశం బుధవారం అనంతరం పరిధిలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్వహించారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గా పుట్ట విరేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి సిరబోయిన వెంకటేష్ యాదవ్‌లను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా వేల్పుల మల్లయ్య యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్, మేకల బాలకృష్ణ, కార్యదర్శిగా పోతుల వెంకటేష్, జక్కుల వెంకటేష్, సహాయ కార్యదర్శులు గా బింగి జంగయ్య యాదవ్, బోయిని పరమేష్ యాదవ్, కవట స్వామి,రాచకొండ కృష్ణ, జంగా శ్రీనివాస్, డేగల స్వామి కోహడినేటర్ గా అవిషెట్టి రమేష్ అధికార ప్రతినిధిగా గుడ్డేల శ్రీనివాస్ జల్ల రాజు నర్సింహ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఒగ్గు కృష్ణ యాదవ, పెరబోయిన నర్సింహ, ఏర్రబోయిన రమేష్, జమ శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ పెద్దలు సోమనబోయిన సుధాకర్ యాదవ్, తొట్ల స్వామి యాదవ్, బెల్లీ చంద్రశేఖర్ యాదవ్, శెట్టి బాలయ్య యాదవ్, కొనపూరి కవిత రాములు, మాజీ ఎంపీపీ వెంకటేష్ యాదవ్, నక్కల లక్ష్మినారాయణ యాదవ్, నరాల వెంకట్ స్వామి యాదవ్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

- ఏసీపీ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ- భువనగిరి

నేడు నిర్వహించే బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులు ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఏసీపీ వెంకట్ రెడ్డి కోరారు. బుధవారం భువనగిరి పట్టణంలో పీస్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రశాంత వాతావరణం లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ చేసుకోవాలని అన్నారు.ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్‌అర్జునయ్య.అడ్మిన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ముస్లిం మైనారిటీ సోదరులు ఖాజా బషీరొద్దీన్ ఈద్గా ఖతీఫ్ ఎండీ.ఫారోఖ్,ఎండీ అమీన్ మెమన్,ఎండీ ఇబ్రహీం, ఇక్బాల్ చౌదరీ,తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నవతెలంగాణతో మాట్లాడుతూ.. బక్రీద్, తొలి ఏకాదశి పండుగలు ఒకే రోజు వస్తున్నాయని, ప్రజలందరూ శాంతి సామరస్యాలతో పండుగలను ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లోను కాకుండా ఏదైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు వెంటనే సమాచారం అందజేయాలని కోరారు.



అధిక ఫీజులు అరికట్టాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బుధవారం డీఈఓ ఆఫీస్ సుపరింటెండెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, జిల్లా కార్యదర్శులు భువనగిరి ఉపేందర్, పాండాల శరత్, ఎండి. మసూద్, నాయకులు బోల్లేపల్లి వినయ్, కొండోజు సాయి, వడ్డేబోయిన బన్ని పాల్గొన్నారు.

మోటకొండూర్ : ప్రయివేటు పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి రేగు రమేష్ ఆధ్వర్యంలో బుధవారం ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోనాయకులు అష్రాఫ్, సద్దాం,నరేష్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ప్రయివేటు పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిరామ్, శివ, సన్నీ, భరత్, అఖిల్, శివ తదితరులు పాల్గొన్నారు.





నూతన గ్రామపంచాయతీ భవనాలను పూర్తి చేయాలి



నవతెలంగాణ- భువనగిరి రూరల్

జిల్లాలో నూతనంగా మంజూరైన 113 గ్రామ పంచాయతీ భవనముల నిర్మాణాలను మూడు నెలల లోపు పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ పంచాయతీ రాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. బుధవారం నాడు కాన్ఫరెన్స్ హాల్లో ఆయన అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 421 గ్రామ పంచాయతీలకు గాను భవనాలు లేని 113 గ్రామపంచాయతీలకు కొత్తగా భవనాలు మంజూరయ్యాయని, వీటి పనులను వెంటనే చేపట్టి మూడు నెలల్లోపు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. ఉపాధి హామీ పనుల క్రింద 84, ఎస్.డి.ఎఫ్. కింద 24, ఆర్జి ఎస్ఏవై కింద 5 గ్రామ పంచాయతీ భవనాలు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి సునంద, పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

సివిల్ సప్లయి హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



సివిల్ సప్లయి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి,సివిల్ సప్లయి హామాలీస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎండీ.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సివిల్ సప్లయి కార్పొరేషన్ మేనేజర్ గోపి కృష్ణకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న హమాలీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని,యూనిఫాంలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ముదిగొండ బసవయ్య పాపగల శంకరయ్య, పురుగుల మారయ్య మామిండ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్ పరామర్శ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ సాయి గూడెం 2వార్డుకు చెందిన గడిపే యాదఎల్లయ్య కూతురు ఇటీవల మరణించింది. బుధవారం కుటుంబాన్ని మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య , బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ పరామర్శించారు. అదేవిధంగా ముద్దేపాక రవిని, వార్డు మాజీ సభ్యులు భీమగాని నరసింహ,గంగదారి పరమేష్‌లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, పట్టణ ఉపాధ్యక్షులు బీజన బాలరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, సీనియర్ నాయకులు మైల శ్రీశైలం, సంగి స్వామి పాల్గొన్నారు.





కావ్యారెడ్డికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవూర

బీజేపీ నాగార్జున సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డి కూతురు కావ్యారెడ్డి గత కొద్దిరోజులుగా అనారోగ్యంగా ఉండడంతో బుధవారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో బీజేపీ మండల అధ్యక్షులు ఏరుకొండ నర్సిహమ్మా, బీజేపీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నివేదితరెడ్డి మాట్లాడారు. కూతురుకు అనారోగ్యతో ఉండడంతో నియోజకవర్గలో జరుగుతున్న బీజేపీ కార్యక్రమాలకు రాలేకపోయానని, అన్ని విధాలుగా వెనక ఉండి నడిపిస్తున్నని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మోర్చా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అన్న దానం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పాల్తీ తండాకు చెందిన పాల్తీ కాంతి (65) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. కడసారి చూపు చూసేటందుకు వచ్చిన బంధువులకు దాదాపు 250 మందికి ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్, నాగార్జున సాగర్ బీజేపీ ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డి తన ఫౌండేషన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్తీ రఘు, పాల్తీ కొటేష్, పాల్తీ రంలాల్, రాత్లవత్ శ్రీను, మల్టీ పర్పస్ వర్కర్ పాల్తీ రాజారావు, పాల్తీ బాలు, పాల్తీ కృష్ణ, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మైత్రి సంఘాలను ఏర్పాటు చేస్తాం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఐక్యత ,సోదర భావం పెంపొందించే విధంగా నేర రహిత సమాజ నిర్మాణానికి త్వరలోనే మైత్రి సంఘాలను ఏర్పాటు చేస్తామని స్థానిక ఎస్సై సైదాబాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బక్రీద్ తొలి ఏకాదశి పండుగలను పురస్కరించుకొని శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశమని భిన్నత్వంలో ఏకత్వం సూక్తితో భారతీయులందరూ సోదర భావంతో పండుగ జరుపుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కుల మత రహిత సమసమాజ స్థాపనకు మైత్రి సంఘాలు దోహదపడతాయని అన్ని వర్గాల ప్రజలతో మైత్రి సంఘం ఏర్పాటు చేస్తామని ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించి ఐక్యత సోదర భావం నేరహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సురేందర్ గిరిబాబు స్థానిక ప్రజాప్రతినిధులు ,అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.



అనిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చండూరు

చండూరు మండలంలోని కొండాపురం గ్రామానికి, చెందిన అనిత కుటుంబానికి పిల్లల చదువుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం కొండాపురం మాజీ ఎంపీటీసీ, ఉస్మానియా జేఏసీ ఛైర్మెన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పిల్లల చదువు అయిపోయే వరకు తనవంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వార్డ్ మెంబర్ ఓర్సు జ్యోతి జనార్ధన్, మాజీ వార్డ్ మెంబర్ ఓర్సు లక్ష్మణ్, కొండాపురం వడ్డెర సంఘం నాయకులు వరికుప్పల రామలింగం, ఓర్సు నాగరాజు, భరత్, వెంకటయ్య పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి పివి.నరసింహారావు

నవతెలంగాణ-కోదాడరూరల్

భారత ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశానిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు బొల్లం కళ్యాణ్ అన్నారు. బుధవారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు



జయంతి వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి కళ్యాణ్ పూలమాల వేసి ఘన నివాళులర్పించి మాట్లాడారు. దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని పగ్గాలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గట్టెక్కించిన మహనీయుడని పీవీ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, పట్టణ కౌన్సిలర్లు గుండెల సూర్యనారాయణ, డాక్టర్ బ్రహ్మం, మైస రమేష్, అపర్ణ వెంకట్, బిఆర్ఎస్ నాయకులు పోటు రంగారావు, సంపేట ఉపేందర్ గౌడ్, బత్తుల ఉపేందర్,ముస్తఫా, మేకపోతుల సత్యనారాయణ, మాదాల



ఉపేందర్, తమలపాకుల లక్ష్మీనారాయణ, విద్యార్థి నాయకుడు వంశీ, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పీవీ నరసింహారావు సేవలు చిరస్మరణీయమని ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ యారగాని నాగన్నగౌడ్ సీన నాయకుడు సామ్రా శివారెడ్డి అన్నారు. పట్నంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు జయంతి వేడుకలను బాచి మంచి గిరిబాబు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీవీ ప్రధానిగా భారతదేశానికి చేసిన సేవలు ఎనలేనివని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శీనన్న, జక్కుల మల్లయ్య, సమ్మెట సుబ్బరాజు, కోల మట్టయ్య, బెంజమెన్ బెల్లంకొండ గురువయ్య, బంటు సైదులు, బెంజిమెన్ కష్టాల సైదులు, పి.రామ్మూర్తి, రడపంగు సైదులు తదితరులు పాల్గొన్నారు.



కుల సంఘాల భవనాలకు నిధులు మంజూరు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండలానికి చెందిన వివిధ కుల సంఘాల భవనాలకు.నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో నిధులు మంజూరు చేశారని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో భవన నిర్మాణం కోసం స్థలాలను బుధవారం తాసిల్దార్ పులి సైదులు గౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ ఐతరాజు యాదయ్య, రాధారపు బిక్షపతి, కన్నెబోయిన సైదులు, మచ్చ నరేష్, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీమంతం వేడుకలు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

మండలంలోని కొత్త నందికొండ గ్రామపంచాయతీలో గల అంగన్వాడీ కేంద్రం-1లో బుధవారం శ్రీమంత వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శారద, ఫీల్డ్ అసిస్టెంట్ అంగన్వాడీ టీచర్లు మాధవి, వినోజ, అంగన్‌వాడీ హెల్పర్స్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



పీఆర్‌టీయూ మండల శాఖలు ఏర్పాటు

నవతెలంగాణ-అడిదేలపల్లి

పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారెడ్డి, శంకర్ సమక్షంలో మిర్యాలగూడ డివిజన్‌లోని వివిధ మండలాలకు బుధవారం మండల శాఖలను ఏర్పాటు చేశారు. అడవిదేవులపల్లి మండల శాఖకు మండల అధ్యక్షులుగా వడ్త్యా వెంకట్రామ్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కే.మహమ్మద్ ఎన్నికయినారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులుగా కుర్యా నాయక్, తిరుపతినాయక్, ధర్మనాయక్, పిచెయ్య, భాస్కర్, సీతారాములు, బొడ్డుపల్లి శ్రీనివాస్, బంటు నాగేందర్, కర్తాల వెంకటయ్య, కర్నాటి రాంరెడ్డి, ధనవాత్ రవీందర్, పెరుమల్ల నగేష్, పిల్లుట్ల చెంద్రశేఖర్, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

శాంతియుత వాతావరణంలో బక్రీద్, తొలి ఏకాదశి పండుగను జరుపుకోవాలని నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ బిసన్న సూచించారు. బుధవారం నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్‌లో బక్రీద్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమ, నిబంధనలపై స్థానిక ఎస్ఐ సురేష్‌తో కలిసి నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం, మైనారిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మొదటగా నందికొండ పట్టణ ప్రజలకు ముందస్తుగా బక్రీద్, ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. నందికొండ పట్టణం శాంతికి ప్రతీకని, బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ముస్లిం, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నడిరోడులో వ్యక్తిపై దాడి

పోలీస్ స్టేషన్ కూత వేట దూరంలో ఘటన

ఆర్తనాదాలు చేస్తున్న పట్టించుకోని స్థానికులు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని నడిరోడ్డుపై ఓ వ్యక్తిపై గుర్తుతెలియని వ్యక్తులు సినీ ఫక్కీలో దాడి చేసిన సంఘటన బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సమీపంలో ప్రధాన రహదారిపై కారులో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన మహేష్ మున్సిపాలిటీలో పనిచేస్తాడని అతని గుర్తుతెలియని వ్యక్తులు విపరీతంగా కొట్టి కారులో ఎక్కించుకొని బలవంతంగా తీసుకొని వెళదామని ప్రయత్నం చేశారు. విపరీతంగా కొట్టడంతో ఆ వ్యక్తి ఆర్తనాదాలు చేశారు. కనీసం పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదు. అనంతరం బాధితున్ని సమీపంలో ఉన్న రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించగా పోలీసులు తమ వాహనంలో బాధితుణ్ణి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటన చూసి పట్టణవాసులు భయభ్రాంతులకు గురయ్యారు. అసలు ఏమి జరుగుతుంది నడిరోడ్డుపై తన్నుకుంటుంటే పోలీసులు ఏం చేస్తారని బాహాటంగా ప్రశ్నిస్తున్నారు. స్థానికులు వారి వద్ద మరణాయుధాలు ఉన్నాయేమోనని భయపడి దగ్గరకు పోలేదు అని చెబుతున్నారు. అకస్మాత్తుగా సంఘటన జరగడంతో విషయం ఆ నోట ఈ నోట పడి చర్చనీయాంశంగా మారింది.